# ధర్మసాధని

[బ్రహ్మసాధనాశ్రమ పక్షమున ప్రతిశనివారము ప్రకటింపబడును.]

ధర్మంచర । ధర్మాత్ పరం నాస్తి । ధర్మః సర్వేషాం భూతానాం మధు.

సంపుటము ౮. | కాకినాడ:—శనివారము, ౨౬, ఫిబ్రవరి, ౧౯౨౧. | చందా సం॥ రు. ౩
సంచిక ౯. | | విడిసంచిక అ ౧.

ఓమ్.

"క. నీపాద కమలసేవయు,
నీపాదార్చకులతోడి నెయ్యము, నితాం
తాపార భూత దయయును
దాపసమందార! నాకు దయసేయ గదే!"

"క. నాకుఁ దగ సఖ్యము పుణ్య
శ్లోకులతో గాని తత్త్వశూన్యులు సంసా
రైకవిమోహులతోడం
గా కుండ నొనర్పు మయ్య కలుషవిదూరా!"

---

భావమత్తత యనేకులకు గలుగును. అనేకులు సకల కార్యములను బరిత్యజించి, రెండుమూడు ఘంటలు నిజ హృదయములయొక్క భావములోనే మత్తులైయుందురు. ఆ భావముయొక్క మత్తతలోనే వారికత్యంతోల్లాసమును నానందమును. కాని సహజమత్తత, ఓయి భక్తిశిష్యార్థీ! జీవనగతమని యెఱిగియుండుము. కేవల హృదయము భక్తికి నాధారముగాదు; సమస్త జీవనమును భక్తియొక్క మత్తతకు నాధారము. సహజమత్తతలో కేవల హృదయము గాక, సమస్త జీవనమును మధుమయమగును. జలమును కేవలము వృక్షముయొక్క శాఖమీఁద బోసిన, నది సమస్త వృక్షమును బరిపోషణము చేయజాలదు. కాని యెజలము వృక్షముయొక్క మూలదేశమునందు బడునో, యది శాఖోపశాఖలను, బల్లవాదిపూర్ణమైన, సమస్త వృక్షమును, బరిపుష్టిజెందించి, తేజముతో నుంచును. అటులే, యెమత్తత యాత్మయొక్క గభీరతమమూలదేశమునకు బోవునో, యది సమస్త జీవనమును మధురముజేయును. సహజమగు మత్తత హృదయముయొక్క యొక సామయిక భావము కాదు; ఇది జీవనముయొక్క యవస్థ. ఒక నికృష్టదృష్టాంత ద్వారమున దీనిని దెలియనగును. మాదకద్రవ్యముయొక్క పూర్ణమత్తత ననుభవింపగోరువాఁడు చతురతతో బలుమాఱు గంజాయిదమ్మును బాగుగ లోపలికి బీల్చును; లోపలిప్రదేశమంతయు బూర్ణమగునటుల తత్ధూమాదకపు పొగను బీల్చివేయును. అదేవిధమున జతురభక్తుడు, తన సమస్త జీవనమును, అంతర్బాహ్యముల సమస్త వ్యాపారములును, మిష్టమై పోవునటుల యాననందరసము నాకర్షించును.

కేశవచంద్రసేను.

---

నేను అనెడి యహంకారమే, జ్ఞాననేత్రమునకు పొరగప్పి, సత్యమును మరుగు పరచుచున్నది. తప్పుత్రోవకు అదియె మూలము. మాయకు అదియే కారణము. పాపమునకు అదియే బీజము. అసూయకు, అన్యాయముకు, చౌర్యముకు, హింసకు, హత్యకు, అదే కారణ భూతము.

బుద్ధుడు.

---

భగవంతునియందు పూర్ణమైన భక్తివిశ్వాసములు గల మానవునకు, అసాధ్యమగు కార్యము మొకటియు లేదు.

జీసస్.

---

# అక్షయ సంపత్తి.

——:o:——

ఆర్జనయన్న మనుష్యునికి అతిప్రీతి. ఏదోయొక విధమైన సంపాదనయందు మనుజుడు తన శక్తిని ఉపయోగించుచుండును. కాని వయస్సు అధికమయినకొలదిని, బుద్ధి వికసించినకొలదిని అతడు వాంఛించు వస్తువులయొక్క స్వరూపమును మాఱుచుండును. పసితనమునందే యీశక్తి మనుజునియందు సువ్యక్తమగుచున్నది. చూచినదెల్ల బాలుడు కావలయునని పోరు పెట్టుచుండును. సాధ్యాసాధ్యవిచారము అతని కుండదు. యుక్తాయుక్తవిచక్షణయు అంతకుముందే యుండదు. అతనికి సింహములు గావలె, ఏనుగులు గావలె, మోటారులు గావలె. బైసికిళ్ళు గావలె, చుక్కలు గావలె, సూర్యచంద్రులు గావలె, పండ్లు గావలె, మిఠాయి గావలె, వేయేల కన్నవెల్ల విన్నవెల్ల గావలసినవే. భూనభోలోకమున గల వస్తువుల నెల్ల వానికి సంపాదింపవలయుననియే యుండును. ఈ ఆర్జనాసక్తియే యువకునియందుగూడ కనబడుచున్నది. కాని యీవయసునందు యుక్తాయుక్త విచారమును సాధ్యాసాధ్యవిచారమును కొంతవరకు ఏర్పడుచున్నది. తనవి వారివి అను భేదము గుర్తింపబడుచున్నది. పొందనలవిగాని వానికై అతడు సాధారణముగా కాలమును పాడుచేయడు. కాని బాలునియందును యువకునియందును ఒక్క సామాన్య ధర్మము మాత్రము కనుపించును. అది యెద్దియన్న ఐహిక సుఖాస్పదమైన వస్తువును గోరుటయే. చిన్నతనమునందు వేనికై పోరుపెట్టునే వానినే పెద్దతనమునందు స్వశక్తిమూలమున సంపాదించుటకై ప్రయత్నించును. నాడు కలిగిన ఉద్దేశమును నేడు నెరవేర్చుకొన కృషి చేయును. ఇంతియే తారతమ్యముగాని వాంఛమాత్రము భౌతిక వాంఛయే. ఇట్టి వాంఛ కొలదిమందికి త్వరలోనే తీరినను అనేకులకు ఎప్పటికిని తీరనట్లు తోచెడు. తమ యావజ్జీవితమును కొందరికి సంతుష్టి కలుగుట లేదు కాని బుద్ధిమంతులు ఈ భౌతిక సంపత్తియొక్క తత్వమును గ్రహించి త్వరలో దానిపై ఆసక్తిని వదలుకొనుచున్నారు.

భౌతిక సంపద వృద్ధిగావలయునన్న అన్యులకు బాధను కలిగింపక తప్పదు. ఒకడు మేడగట్టినచో ఎందఱికో ఇండ్లు కూలుచున్నవి. ఒకడు ధనవంతుడైన మఱి యెందఱో దరిద్రులు అగుచున్నారు. అందుచే బుద్ధిమంతులు పరులహింసచే తాము అనుచితమైన వృద్ధిబడయజాలరు. అంతియేగాక యీసంపాదనయందు సంతోష మెక్కడ? సంతుష్టి యెక్కడ? ఎంత గడించినను ఇంకను గడింపవలయు ననియే, యిచ్ఛ కలుగుచుండును. అందుచే సంతుష్టియే సంతోషమునకు మూలమని గ్రహించి వివేకవంతులు కలిగినదానితో శీఘ్రమే సంతృప్తిని పొంద అభిలషించుచుందురు. ఇట్టికోరికి వారికి జనించుటకు మఱియొక కారణముగూడ గలదు. ఈ సంపదలు అస్థిరములైనవి. ఒకనాడు మేడలలో వసించినవారు మఱునాడు గుడిశెలలో కాపురము చేయవలసిన వారగుచున్నారు. నేడు అధికార గర్వాంధకారమున విఱ్ఱవీగినవారు రేపు పిలిచిన పలుకు వాడు లేక జీవనము గడపవలసిన వారగుచున్నారు. ఎంతో కష్టముతో కూర్చిన ధనరాసులుగాని, ఎంతో గర్వపడిన అధికారములుగాని, ఎంతో మురిసికొన్న బిరుదావళులుగాని కొట్టకొనకు ఉప్పుకల్లుకు కొఱగానివగుచున్నవి. అందుచే జ్ఞానులు అస్థిరములైన యీ సంపదల వైపునకు తమ బుద్ధిని ఎక్కువగా పోనియ్యరు,

ఈభౌతికైశ్వర్యము నిమిత్తము గాకపోయినను కొందరు విజ్ఞాన సంపాదనమునందు తమ బుద్ధిని వినియోగించెదరు. ఈజ్ఞానసంపత్తి భౌతిక సంపత్తివంటిది గాదు. జ్ఞానసంపాదనమును ఎందరు చేసినను ఒకరికి ఇంకొకరి మూలమున కలుగబోయెడి నష్టమేమియు లేదు. జ్ఞానధనమును ఎందరు ఆర్జించినను ఆర్జింపవచ్చును. ఎంతసంతోషమునైనను పొందవచ్చును. వృక్షముల యొక్క రహస్యముల గ్రహించుటకై యెందరో ప్రయత్నింపవచ్చును. ఖగోళమర్మముల గ్రహించుటకై ఎందరో కృషిచేయవచ్చును. సాహిత్య విశేషముల తెలిసికొనుటకై యెందరో శ్రమపడవచ్చును. సర్వవిధముల విజ్ఞానమును పెంపొందజేసికొన పాటుబడవచ్చును. ఈజ్ఞానధనమును ఎందరు పంచుకొన దలచినను పంచుకొనవచ్చును. పంచుకొన్న యెల్లవారును తరుగని సంతోషమును బడయవచ్చును. కాని ఈ విజ్ఞానమునకు గూడ ఒక్క బాధ తప్పినదిగాదు. జ్ఞానము వేగముతో ముందుకు సాగుచున్నది. నిన్న సత్యమని నమ్మబడిన విషయము నేడు అసత్యమని ఋజువు చేయబడుచున్నది. శాశ్వతమైన సత్యము తేలుటలేదు. కాన జ్ఞానము వలన విపులానందమును పొందవలయునని అభిలషించువానియాశ వట్టి అడియాసయగుచున్నది, అందుచేతనే పెద్దలు వేదవేదాంగములెల్ల అపరవిద్యలన్నియు బ్రహ్మవిద్యయే పరవిద్యయనియు దానిని సాధించుటయే మనుష్యునికి కర్తవ్యమనియు ఘోషించియుండిరి. బ్రహ్మవిద్యాగరిష్ఠులగు శ్రీశంకరాచార్యుల వారికిని వైయాకరుణుకిని జరిగిన సంవాదమును

ఈసంగతినే స్పష్టపరచుచున్నది. "డుకృఞ్కరణే" "డుకృఞ్కరణే" యని వ్యాకరణ శాస్త్రమును వల్లెవేయుచున్న వృద్ధ పండితుని జూచి "భజగోవిన్దం భజగోవిన్దం భజగోవిన్దం మూఢమతే। సంప్రాప్తే సన్నిహితేకాలె నహినహిరక్షతి డుకృఞ్కరణే" "డుకృఞ్కరణే అనెడు మాట నిన్ను కాపాడనేరదు, గోవిందుని భజింపు"మని హెచ్చరించెను. నానావిధ శాస్త్రపఠనముచే పొందబడు జ్ఞానసంపత్తి శాశ్వతము గాదు. నిర్మలానందమును ప్రసాదింపనేరదు. శాశ్వతసంపత్తిని బడయుట మన ఉద్దేశమే యగుచో మనదృష్టి మారవలయును. సకల విజ్ఞాననిధులను వేని ఆధారముచేసికొని తమ విజ్ఞానసౌధమును నిర్మాణముచేయుచున్నారో ఆప్రకృతిని, ఆమానవసంఘమును మనము వేరొకదృష్టితో విమర్శింప నేర్చుకొనవలయును.

ప్రకృతియొక్క తత్వమును తెలిసికొనుటకై ప్రయత్నింపవలయును. చరాచర సమన్వితమై యీ మహావిశ్వము ఎచటినుండి బయలుదేరెనో ఆ ఆదికారణమును గూర్చి ఆ పరమ తత్వమును గూర్చి యోచింపవలెను. ప్రకృతిశాస్త్రజ్ఞుడు ఈ మూలకారణముని గూర్చి ఒక్క మాటయైనను చెప్పకపోవచ్చును. మానవచరిత్రను లిఖించెడు చరిత్రకారుడు ఆసూత్రధారుని గూర్చి ఒక ముక్కయైనను సూచింపకపోవచ్చును. కాని విజ్ఞానము ఏమి సాక్ష్యమొసగుచున్నది. మానవచారిత్రమేమి ఉద్ఘోషించుచున్నది? విజ్ఞానవేత్త అవిరక్కముగా ఒక్క విషయమును నమ్ముచున్నాడు. ప్రకృతి అనుల్లంఘనీయములగు కొన్ని ధర్మములకులోనై నడచుచున్నదని అతడు స్పష్టముగా నమ్ముచున్నాడు. ఈనమ్మకమే అతని సకలపరిశోధనలకు నాధారభూతమైయున్నది. భూమి తన వైపునకు సమస్తవస్తువులను ఆకర్షించునని యేల నమ్మవలెను? నేటివరకు ఆకర్షించెనో, రేపు గూడ అట్లే చేయునని నమ్మకమేమి? సూర్యుడు ఎప్పుడు ఒక పద్ధతికి లోబడి వర్తించునని యేల విశ్వసింపవలెను? సమస్త వస్తువులును తమ తమ ధర్మముల గోల్పోవక యెప్పుడు ఒకేతీరున ఉండునని యేల నమ్మవలెను? ఇన్నివందల సంవత్సరముల నుండి మమ్ము ప్రకృతి మోసపుచ్చలేదనుట ఒక యుక్తి గానేరదు. రేపు ఏల యీసర్వధర్మములు తారుమారు కాకూడదు? కాని విజ్ఞానవేత్త ప్రకృతి తన్ను మోసపుచ్చదను గాఢవిశ్వాసముతో నిరంతరము శ్రమపడుచున్నాడు. అతని విశ్వాసము నానాట దృఢమగుచున్నది. ఇవ్విధముననే చరిత్రకారుడు తన చారిత్రిక పరిశోధనములచే ధర్మము విజయమొందునని విస్పష్టముగా ప్రకటించుచున్నాడు. ఈవిశ్వాసమే అతని నిరంతర ప్రయత్నమునకు ప్రోత్సాహము నొసంగుచున్నది. వైజ్ఞానికుడు ఎవ్వానిని ప్రకృతి ధర్మములని పల్కుచున్నాడో ఆధర్మములే మత పరిభాషయందు విశ్వరాజ్యమును నడపుటకు భగవంతుడు అవలంబించు శాసనములగుచున్నవి. నానాదేశముల చరిత్రములను పరిశీలించువారు ఒకానొక దేశముయొక్క పరిస్థితుల గమనించి అది యెట్లుగా ముందు మారునో సులభముగా చెప్పగల్గియుందురు. సూర్యచంద్రాదుల గమనమును నిశ్చయించినట్లే రాజ్యముల పరిణామమును గూడ నిశ్చయింప వీలుగానుండును. సమస్త విశ్వమునందును ఒక సూత్రధారుడు పనిచేయుచున్నాడు. ధర్మమును ఎల్లెడల స్థాపించుచున్నాడు. విశ్వవ్యాప్తమైన ధర్మమునందు గల విశ్వాసమే ఈశ్వర విశ్వాసమునకు దారిచూపుచున్నది. విశ్వాసియైన మనుష్యుడు జీవనయాత్ర గడపినకొలది విశ్వమునకు పరబ్రహ్మముతో నైక్యమును సాధింపగల్గుచున్నాడు. ఈవిశ్వాసమే క్షీణింపని సంపత్తి; ఐహికవస్తుజాలముచే రాజాలని ఆనందము. నిరంతరమును మార్పుచెందుచుండెడి జ్ఞానసంపత్తిచే రాజాలని ఆనందము ఈవిశ్వాసపూర్ణమైన జీవనమువలన గలుగగలదు. "నమ్మిచెడినవారు లేరు" అన్నట్లు ధర్మస్వరూపియగు ఈశ్వరుని యందు విశ్వాసముంచిన యెవ్వరును నిరర్థక జన్ములు కాజాలరు. విశ్వాసము చూపిన కొద్ది ఇంకను విశ్వాసముంచుటకు ప్రేరణ కలుగుచుండును. విఫలము గాని విశ్వాసము వలన ఈశ్వరునియందు ప్రేమ గాఢమగును. ఈశ్వర విశ్వాసము, ఈశ్వర భక్తి, ఈశ్వర ప్రేమను మించిన సంపత్తి యెద్దిగలదు? ఇదియె అక్షయ సంపత్తి.

పా॥ స॥

---

1919—20 సంవత్సరమున పల్లెపు పాఠశాలల సంఖ్య 32,879 నుండి 34,288 వరకు హెచ్చెను. విద్యార్థులసంఖ్య 43 వేలు హెచ్చెను. ప్రయివేటు పాఠశాలల సంఖ్య మాత్రము 4003 నుండి 3767 వరకు తగ్గెను. విద్యార్థుల సంఖ్య 110,000 నుండి 104,300 వరకు తగ్గెను.

---

సత్యమేవ జయతే

ధర్మసాధని

శనివారము, ౨౬, ఫిబ్రవరి, ౧౯౨౧.

# ఆదిహిందువుల కర్తవ్యము.

—:o:—

ప్రపంచమున ఒక అణువైనను వ్యర్థముగ లేదు. ప్రతివస్తువు నిరుపయోగమైనది గాకుండుటే గాక అది లేనిది ప్రపంచము నడవదు. ఈమహాసత్యము అంతకంతకు విశేషముగా గుర్తింపబడుచు వచ్చెను. ఈ యుగమున అయ్యది పూర్ణముగ తెలిసికొనబడెను. జ్ఞానముగలవారు తమ అధిక్యతయందు కన్నుగానక అజ్ఞానులను పశువుల మాడ్కి చూచిరి. దేశముపాలించువారు తమ యౌన్నత్యముచే గర్వితులయి ప్రజలను బానిసలనటె చూచిరి. ధనము సముపార్చువారు తమ ఐశ్వర్యము వలన తమ్ము తాము మరచి బీదలను చీములు, దోమలరీతి చూచిరి. జ్ఞానము, అధికారము, ధనము బడసినంతమాత్రమున ఎవరును ఇతరుల తోడ్పాటు లేక ఒక క్షణమైనను క్షేమముగా జీవింపజాలరు. మరియు ఏకొందరకు మాత్రమే అవి లభ్యముగునవిగావు. ప్రయత్నముచేసిన ఎల్లరు వానిని సంపాదింపవచ్చును. కాని అవి పొందినవారికిని పొందనివారికిని ఒక విధమయిన భ్రమ కలుగుచున్నది. ‘ఇప్పుడు కలిగియున్నాము; ఇక శాశ్వతముగా కలిగియుందుము’ అని కలిగినవారును, ‘ఇప్పుడు లేకున్నది; ఇంకెప్పటికిని లేకుందుము’ అని లేనివారును భ్రమించెదరు. ‘కలిమి లేములు కావడికుండలు’ అను లోకసామాన్య ప్రవచనము ఎవరియనుభవములో వారికి తెలియువరకు జనులు దాని యాథార్థ్యము తరచు అంగీకరింపరు. అదిగాక విద్యావంతులు, అధికారులు, ధనికులు ఉదారస్వభావులై యుండుట అరుదు. తా మనుభవించినను అనుభవింపకున్నను, తమ సంపదయావత్తు తమతోనె యుండవలెనను స్వార్థపరత్వము వారిని పూర్ణముగ ఆవహించును. ధానము, త్యాగము వారి జీవితములో ఏకోశమున గాన్పింపదు. స్వార్థపరత్వము ఇతరుల కలిమిని జూచి యోర్వజాలదు; అన్యులను సదా అణచియుంచగోరును. ప్రతివ్యక్తియందు గలశక్తి గుర్తింపబడక పోవుటవలన, అధికులలో స్వార్థము మిక్కుటముగా నుండుటవలన, నిమ్నోన్నత తారతమ్యములు మానవులందు ప్రబలుచున్నవి. ఈభేదభావము ఒక్క గర్భమునుండి జనించు సంతానమునందు వైషమ్యములు కలిగించును; ఏకదేశవాసులలో విరోధములు పుట్టించును. ఈభేదభావవశమున నె, కుటుంబములు కూలినవి; దేశములు ధ్వంసము లయినవి. మన భారతవర్షముయొక్క పతనమునకు కారణ మేమి? ఈభేదభావ మే గదా? సర్వమానవ సమానత్వము అంగీకరింపబడిననె గాని మానవులలో ఐక్యత, సఖ్యత, వృద్ధి యుండనేరవు. సర్వమానవ సమానత్వధర్మమును ప్రతిదేశము నేడు స్వీకరించినది; అనుష్ఠించుచున్నది. కార్మికులు, సామాన్యవృత్తులచే జీవించువారు కోటీశ్వరుల దాస్యమునుండి విడివడి వారినె తమ కట్టుచే గజగజ వణకించుచున్నారు. పాలితులు పాలకులను తమ పాదాక్రాంతుల జేయుచున్నారు. ప్రతివ్యక్తి నేడు తనశక్తిని, తన ప్రయోజనమును గ్రహించి తానులేక సంఘము ఒకనిమిషమైన సురక్షితముగ నుండదని సహాయనిరాకరణముచే చూపుచున్నారు. భారతవర్షము ఇప్పుడు ప్రపంచముతోపాటు తానును నూతనపథము పట్టినది. దాస్యజీవనమునుండి విముక్తి గోరుచున్నది. పాలకపాలితులందు సమానత్వము నెలకొల్ప నుద్యమించినది. అందునకు సాధనముగ సహాయనిరాకరణమును ప్రయోగించుచున్నది.

ఆదిహిందువులారా! ఈసమయమున మీ కర్తవ్య మేమి? దేశములో చదువుకొన్నవారు, ధనము గలవారు పరిపాలకులకు సహాయనిరాకరణముచే తమ యుపయోగము వ్యక్తపరచి వారితో సరిసమానముగ మెలంగుటకు యత్నించుచున్నారు. ఎవరిహక్కులు వారు విశదపరచుకొనుటకు దేశములోని జనులెల్ల రొక్కటిగ ప్రయత్నించిననెగాని వారి యుద్యమము కొనసాగుట దుర్ఘట మని వారును గ్రహించిరి. మహమ్మదీయులు, హిందువులు సోదరులవలె నుండుటకు నిశ్చయించిరి. మహమ్మదీయులు, హిందువులు దాదాపు సమానస్థితియందుండుటచే వారిలో మైత్రినికూర్చిన ఆలోచన, ప్రయత్నము సులభముగ బయలు వెడలెను. మహమ్మదీయులు ఈదేశమునకు వచ్చినవారు. అటులనె హిందువులును. ఆదిహిందువులారా! మీరు మాత్రమె అసలు ఈ దేశమునకు

జెందినవారు. మీలో కొందరు మహమ్మదీయులలో, క్రైస్తవులలో కలసియు, కొందరు హిందువులలో చతుర్థవర్ణముగ పరిగణింపబడియు, కొంతసాంఘిక స్వాతంత్ర్యము బడసిరి. కాని మీలోపలున్నవారు ఇంకను యథాస్థితియందేయుండి హిందూధర్మము అనుసరించువారైనను హిందువులచే దూరముగ నుంచబడుచున్నారు. మిమ్ము తాకినంతమాత్రమున వారికి దోషము వచ్చునట! పొలములందు మీరు పాటుపడవలెను. సమస్త కష్టము మీరు అనుభవింపవలెను. మీరు మాత్రము దగ్గరకు రాకూడదు; తాకకూడదు. మిమ్ము ఏనాడో వశముచేసికొన్న హిందువులు మీయెడ వర్తించు విధము ఈచందముగానున్నది! మీ రిది సహించి యూరకుందురా? మీ సాహాయ్యము లేకుండ హిందువులు, మహమ్మదీయులు స్వరాజ్యము సంపాదించుట కల్ల. మహాత్మా గంధి అది తెలిసికొనియె అస్పృశ్యత తొలగించిననె గాని స్వరాజ్యము రాజాలదని దేశీయులకు చెప్పుచున్నాడు. దేశీయులు చేయు ధర్మోపదేశములతో గాని, అల్పసాహాయ్యములతో గాని సంతుష్టినొంది మోసపోక మీ సమానత్వము మీరు కాపాడుకొనవలెను; మీ గౌరవము మీరు నిలుపుకొనవలెను. మీరును మనుష్యులే యని అంగీకరింపబడినది, మీరు వారి యైశ్వర్యమునకు, అభివృద్ధికి తోడ్పడకుడు. 'అస్పృశ్యత తీసివేసి విద్యాలయములు మొదలగు జాతీయసంస్థలన్నిటియందు మమ్ము జేర్చుకొని సర్వవిధముల అభివృద్ధి గాంచుట కవకాశ మిచ్చిననె గాని మేము దేశీయులకు సహకారులము గాము' అని ఆది హిందువులు తీర్మానించుకొనవలెను. అదియె వారి కర్తవ్యము. ఆంధ్రరాష్ట్రీయ ఆదిమ ఆంధ్ర మహాసభ త్వరలో జరుగనున్నదని తెలియుచున్నది. ఆసభయందు అట్టి తీర్మాన మొకటి గావింపబడవలెనని యభిలషించుచున్నాము.

## హిందూమత సిద్ధాంతము-పరమాత్మ.

(పి. సి. మజుందారుగారు.)

VII.

మహావిశాలమై, మానవకోటిలో నైవచనమును బుట్టింపజాలినదై, అనన్యములగు, అగాధములగు అతిపావనమగు నదీనదంబుల పరికిపట్టై, మహోన్నతములగు పర్వతములతోను, ఉన్నత శిఖరోప శిఖరములతోను, సుందరంబులై, సుమనోహరంబులై ఒప్పు వనోపవనంబులతోను, వివిధజంతు సంచారయుత రమణీయముగ నొప్పు మహారణ్యంబులతోను నిండి మహోజ్జ్వల మగుచుండు మన భరతవర్షమందు కర్మ-జ్ఞానోన్నత, వివిధ మతోపాసకుల మనస్సుల రంజింపజేయుచు, బోధ మిచ్చుచు, తనను ప్రవృత్తినివృత్తులయ హిందువులకు ఈశ్వరుడు పర్యాప్తుడు. అనంతుడు, ఆదిమధ్యాంతరహితుడు, కాలస్థితులకు బద్ధము కానివాడు" అను భావము లోతుగ నాటుకొనునట్లు చేసినది, చేయుచున్నది.

ఈశ్వరుడు సర్వమునందిమిడి, సర్వ ప్రపంచములను పాలించుచు, సర్వమును వీక్షించుచు, సమస్తమునకు నతీతుడైయున్నాడు. ఈశ్వరు డిట్టివాడని అంతరాభావములు బాహ్యనిదర్శనములకు నభిముఖ మిచ్చుచున్నవి; ఈశ్వరుడు తనంతట తానె నిబద్ధుడుగ పరిపూర్ణుడుగ వెలుగొందుచున్నాడు. దేశకాల పరిబద్ధుండును గాక, ఒక్కటియందు దాను గాక, సర్వమును దానెయై, సమస్తమును — దేశకాలములను, మనస్సులను మాటలను, అతీతకశక్తులను — అతీతుడై వెలయుచున్నాడు. ఆయనను గురించి వేనోళ్ల యుగయుగముల తరబడి స్తుతించినను ఆయన మహత్వమున కంతులేదు. "ఈశ్వరుడు మాత్రము ఉన్నాడు" అని చెప్పుటకంటె వేరొండు చెప్పనేరము. మన అహంభావత్వముచే మన కేదో శక్తి సామర్థ్యము కలదని భ్రమించెదము. కాని మన చైతన్యశక్తి, సామర్థ్యము, జ్ఞానము, ప్రేమ, పవిత్రత యున్న యెడల అవి ఆపరమేశ్వరుని శక్తి సామర్థ్యములే; జ్ఞాన ప్రేమలే; ఆయన పవిత్రతయె. కాని భక్తుడు మాత్రము మనము తలంచునట్లు నెన్నటికిని తలంచడు, ఒక అగ్నికణమెట్లు మహా అగ్నిగుండమందును, లేక జలబిందువెట్లు జలరాశియందును మిళితమై అగోచరమగుచున్నదో అట్లే భక్తుడు గూడ ఈశ్వరునియందు ధ్యానసమాధులందు నిమగ్నుడగుచున్నాడు. ఈశ్వరుడే సత్యము; తక్కినదంత మిథ్య, మాయ, అను భావము క్రమముగతని విశ్వాసమును బలిష్ఠముగ జనించినది. ఆదిని సదుద్దేశములతో బయలువెడలిన భావతరంగములు, స్థాపింపబడిన సంఘములు లాచారములు తమతమ నిష్కృష్టత చెడి, దారుణ విప్లవములకు గారణభూతము లగుచున్నవి. నిర్జీవ మనస్కులతో నీశ్వరారాధన గావించునప్పుడు, మన చిత్తంబులు అన్యాయత్తంబుల గానీయక జగదీశ్వరాయత్తము లగునట్లు చేసినప్పుడు, జీవనవల్లభుడు, భక్తవత్సలుడు మనలను జేరి మనతో సంభాషించిన యెడల, స్పర్శ చేసిన యెడల విస్మయభరితులమై, పూర్వ ప్రాంభోజ యుగ చింతనాస్మృతను గొని "మనము మే తత్త్వేశ్వమణ" భక్తశ్రేష్ఠ మహామునియొక్క యుక్తి లక్షణమును, భావమును పరమాత్మ తప్ప వేరొండు లేదు; జీవాత్మ, సృష్టి పరమాత్మ యొక్క పరిణామములే (Modifications); అను సిద్ధాంతముగ మాకు టలో మమ్ములను నాశ్చర్యాన్వితులగ చేయుటయె గాక నైతిక జీవనమునకు, స్వమతము (Personal religion) నకు బలాధారము కలుగ చేయుచున్నదని చెప్పుట కవకాశ మిచ్చుచున్నది.

శ్లో॥ అన్తవన్త ఇమే దేహా నిత్యస్యోక్తాశ్శరీరిణః ।
అనాశినోఽప్రమేయస్య తస్మాద్యుధ్యస్వ భారత॥

శ్లో॥ నజాయతే మ్రియతే వా కదాచి
న్నాయం భూత్వా భవితా వా నభూయః ।
అజో నిత్య శ్శాశ్వతోఽయం పురాణో
నహన్యతే హన్యమానే శరీరే॥

శ్లో॥ వాసాంసి జీర్ణాని యథా విహాయ
నవాని గృహ్ణాతి నరోఽపరాణి।
తథా శరీరాణి విహాయ జీర్ణా
న్యన్యాని సంయాతి నవాని దేహీ॥

శ్లో॥ నైనం ఛిన్దన్తి శస్త్రాణి నైనం దహతి పావకః।
న చైనం క్లేదయన్త్యాపో న శోషయతి మారుతః॥

అని ఆత్మయొక్క నిత్యత్వమును గురించి భగవద్గీతలో చెప్పబడినట్లు మేము హృదయపూర్వకముగా నామోదించుచున్నాము. కాని దీనినిబట్టి రణరంగమున వేలకొలది మానవ సోదరులను ఖడ్గవాతంబునకు బాలు చేయుటలో బాపముగాని, నిర్దయగాని లేదనుట తప్పొప్పుల, ధర్మాధర్మముల యొక్క మూలములే ఖండింపబడినట్లుగా మాకు దోచుచున్నది. నిశ్చయముగా సర్వమానవకోటియందును, సర్వదేశకాలములందును విశ్వాత్మ (Universal Soul) కలదు; లేనియెడల సత్యము, కరుణ ఈ రెండును స్వతంత్రి ఆమోదింపబడనుండగనే యుండెడివి. స్వకీయమగు, స్థానికమగు, తాత్కాలికమగు నియమముల నతిక్రమించు మానవ సౌభ్రాతృత్వము, మానవ ప్రేమ కలవు. యిట్టి మానవసోదరత్వము ఈశ్వర పితృత్వమును విశదీకరించును. అయినను స్థానికము, వ్యక్తిత్వము ఎన్నటికిని నశింపనేరవు. వ్యక్తియొక్క అభివృద్ధి, పూర్ణత్వము మతముయొక్క ఆవశ్యకతను దెలుపుచున్నవి.

చ॥ స॥

---

# లేఖలు.

---

## ఒక సందేహము.

యీ నెల ౧౨ తేదిలలో అమలాపురము ప్రధమగోదావరిమండల పంచమ మహాజనసభ అను పేర జరిగియున్న సభయందు కొందరి ప్రోత్సాహముచేత ప్రస్తుతము పంచములుగ పిలువబడుచున్న రాజోలుతాలూకా వాస్తవ్యులు శ్రీ దాసరి వెంకన్నగారు పంచములను పంచమ క్రైస్తవులను యేవిధమగు భేదములేదను తర్కములో లేచి తమ కంఠమెత్తి యిట్లు చెప్ప సాహసించిరి, పంచముల దీనదశను మార్పను నేటివరకు వారిని యభివృద్ధికి తెచ్చుచున్నవారు క్రైస్తవ మతస్థులే గాని, దేశీయులలో నెవ్వరు గారనియు, అందుచేత పంచములెల్లరు పంచమ క్రైస్తవులతో అన్నవిధముల సంబంధము గలుగజేసుకొనుట కర్తవ్యమనియు, పలికిరి.

అయితే యింతకాలమునుండియు ఎవరును గ్రహించజాలనట్టి మాహాత్మ్యమును శ్రీ వెంకన్నగారు తర్కించి చెప్పగలిగినందుల కు వీరి తెలివికి సంతసిల్లవలసియేయున్నది. గాని క్రైస్తవులు పంచములను పంచములుగ అనగా హిందుమతస్థులనుగా నుంచి బాగుచేయుచున్నారో? లేక తమసంఖ్యను అభివృద్ధిచేసుకొను తలంపుతో పంచములను మతాంతరులుగా జేయుచు బాగుచేయుచున్నారో? యీసంగతి మాత్రము చెప్పనందులకు మిక్కిలి వ్యసనపడుచున్నారము.

హిందూ మతస్థులవలె, క్రైస్తవులందును అంటరానివారు లేరనియు, సర్వమానవ సౌభ్రాతృత్వమే తమ మతముయొక్క సారమనియు, చెప్పుచుండుట వింటిమే? యిట్లు మీరు పంచమ క్రైస్తవులని యొక తెగను సూచించుట కారణమేమైయుండునో తెలియకున్నది? యింకను కొందరుండినను వారిని బ్రాహ్మణ క్రైస్తవులని గాని, నాయుడు క్రైస్తవులని గాని, మంగలి, చాకలి క్రైస్తవులని గాని, పిలుచుట వినియుండమే? యీమతావలంబకులందరు సామాన్యముగా పంచములగుటచేత యీ నామము మారనుండును కాబోలు! ఒకడు తన మతమును వీడి అన్యమతావలంబకుడైన వెనుక అతనిని తిర్గి పూర్వమతస్థునిగా పిలుచుట మానరు.

యిది యిట్లుండగా రక్షణ (మోక్షమార్గము) ఒక క్రైస్తవ మతమందే గాని, అన్యమతములందు లేదని కొన్ని నూతనబోధలు వినవచ్చుచున్నవి. అట్టి! నిజముగ రక్షణమార్గ ముండుటచేతనో కాబోలు కూటికి, గుడ్డకు, లేక అమాయకులై, విద్యాహీనులైయున్న పంచమాదులు చాలామంది చలిచీమల గుంపువలె సాగుచున్నారు. యిందుచేతనె వీరి బోధలు పంచమగూడెములలో నదీప్రవాహమువలె పారుచు యితరచోట్ల తొంగియైనను, చూడకున్నవి. వీరు నిమ్నజాతులను అభివృద్ధికి తెచ్చుటయే వీరి ప్రతిజ్ఞయైయున్న యెడల, యేసంఘమువారి నాసంఘమునందె యుంచుచు శ్రీ దొరతనమువారు చేయుచున్న రీతిని చేయుట ఉచితముకాదా?

క్రైస్తవ మతావలంబకుల నవనాగరికత, సర్వమానవ సౌభ్రాతృత్వము, సమత్వమును గూర్చి మొన్నటి విరోధమహాసంగ్రామమే వెయినోళ్ల చాటుచున్నది. కాన నో క్రైస్తవసోదరులార! మీరు మీయిల్లు ముందుగా చక్కబెట్టుకొనుడు. వెనుక యితరుల యిల్లు చక్కబరుప ప్రయత్నింపవచ్చును.

హిందువులారా? దేశీయులారా! ఒక మనవి. మీ రెంత కాలము మాపట్ల మాకీభావము వహించి స్వకృత్యములు మరచెదరో మీ రంతకాలము అధోగతి నుండెదరని నమ్ముడు.

రాజమహేంద్రవరము. కుసుమ ధర్మన్న.

---

## ద్వితీయ ఆంధ్రరాష్ట్రీయ ఆదిమ ఆంధ్రమహాజనసభ.

యీసభ మార్చి ౨౦ తేది ఆదివారము యేలూరు పట్టణమున జరుగును. హైదరాబాదు వాస్తవ్యులగు మ॥ రా॥ రా॥ భాగ్యరెడ్డిగారు అధ్యక్షత వహించెదరు. ఆంధ్రదేశమందు నివసించు ఆదిమాంధ్ర మహాజనులందరును ప్రతినిధులుగా వచ్చి సభను జయప్రదముగా జరుప వేడుచున్నాము. మా జాతియందు అభిమానముగల దేశభక్తు లందరును మా కులజాలగు మాల, మాదిగ, పెద్దలకు ద్రవ్యసహాయము జేసి సభకు పంప ప్రార్థించుచున్నాము. ఈ సభకు వచ్చునట్టి ప్రతినిధులకును మాజాతియందు అభిమానము గలిగి యితర పట్టణములనుంచి వచ్చునట్టి మహానీయులకును భోజన యేర్పాటులు జేయుచున్నాము,

రాయుడు గంగయ్య,
మొర్తల సూర్యనారాయణ,
కార్యదర్శులు.

---

**The Dharma Sadhani Press,**

COCANADA.

***All Kinds of Job work***
***in***
**English & Telugu**
***Promptly and Neatly***
***executed.***

**CHEAPEST HOUSE**
**For School Books and Stationery etc.,**

# READY FOR SALE.

**S. S. L. C. Public Examination 1921.**

(1) Selections in English Prose & Poetry FOR DETAILED STUDY Complete Book Price Rs. 0-10-0.

(2) S. S. L. C. Telugu Text Book For A. and C. Group. For Detailed Study Price Rs. 1-0-0.

—::—

**S. S. L. C. Public Examination 1922.**

English Non-detailed Text Books. Anounced in advance to be used for V Form, in the Year 1920—21.

(1) Parables from Nature by Margaret Gatty. 0-12-0.

(2) Settlers in Canada by Captain Marryat. 0-11-0.

**T. P. VENKAYYA,**
**Book-Seller etc.,**
*COCANADA.*

## కేసరి—పత్ర్యత్రియము.

### లోధ్ర.

గర్భాశయ రోగనివారిణి.

స్త్రీలకు గలుగు ఋతుశూల, బహిష్టు కాకుండుట, ఆకాల బహిష్టి, మైల జాస్తిగాను, తక్కువగానుపోవుట, కుసుమరోగము, సంతానహీనత, రక్తహీనత, మలబద్ధకము, నూతికావాతము, కీళ్ళ నొప్పులు, అరికాళ్ళు, అరచేతులు మంట మొదలగు స్త్రీరోగ వ్యాధులను కుదుర్చును. 24. జా రు. 5. 12 అపుస్సుల బుడ్డి రు 3-0-0. 6 అపుస్సుల బుడ్డి రు 1-10-0.

### అమృత.

రక్తశుద్ధి దాత్రికము.

ఇది రక్తహీనత, మలబద్ధకము, అజీర్ణము, కీళ్ళనొప్పులు, సోమరితనము, మేహవ్రణములు, సుఖసంకటములు, నిస్త్రాణ, కడుపుబ్బు మంట మొదలగు వ్యాధులను నివారించి శరీరమునకు కాంతి ముఖమునకు తేజస్సును యిచ్చును. 24. అపుస్సుల రు. 5. 12అపుస్సుల బుడ్డి రు 3-0-0. 6 అపుస్సుల బుడ్డి రు 1-10-0.

### అర్క.

సర్వజ్వర నివారిణి.

వాత, పిత్త, కఫ, విషమ, సన్నిపాతకొండ, మన్యసమన్య జ్వరములు జ్వరబిళ్ళ విషపడిశ మహాశ్చర్యముగ కుదుర్చును. 6 అ రు 2-8-0; 3 అ రు 1-8-0; 1 అ 0-8-0.

కేసరికుటీరం, ఆయుర్వేద ఔషధశాల,
ఎగ్మోర్, మదరాసు.

# P. SUBBA ROY.

**Ayurvedic Pharmacy,**

*Sri Venkatesa Perumal koil Sannithy,*

TANJORE.

## పి. సుబ్బరాయి.

ఆయుర్వేద ఔషధశాల,

శ్రీవెంకటేశ పెరుమాళ్ళు సన్నిధి, తంజాపూరు.

27. అశోకఘృతము:—ఇది స్త్రీలకు నెలనెలకు క్రమముగా బహిష్టు కాకుండా యుండినాగాని నొప్పితో కూడుకొనిగని గర్భాశయందు నొప్పియుండుటగాని, యెచ్చుతగ్గులుగా నగుటగాని, గర్భవిచ్ఛిన్నమగుటగాని, గర్భిణికాకుండుట వీని నన్నిటిని చక్కపరచి గర్భముధరించి సుందరమైన బలముగల బిడ్డలు పుట్టును. వెల సీసా 1కి రూ 1-0-0, వి. పి. 2 సీసాలవరకు 7 అణాలు ప్రత్యేకము.

28. బృహచ్ఛంద్రోదయ మకరధ్వజము:—ఇది ధాతునష్టం బలహీనమునకు, జ్ఞాపకశక్తికి, స్వప్నస్ఖలితమునకు విలువలేని గొప్ప యౌషధము. మందు ప్రారంభించిన మొదలు దినదినము చిత్రముగ పనిచేయును. కొద్దిదినములలో నెక్కువ గుణమిచ్చును. 7 దినములకు గల మందు రూ. 3-0-0, వి. పి. 7 అణాలు ప్రత్యేకము.

29 చవనప్రాశనము:—ఈ ఔషధమువల్ల శ్వాసకోశసంబంధ శ్లేష్మరోగముతో చేరిన దగ్గు, ఉబ్బసము, క్షయము, గొంతు మంట, కఫము, శ్వాసకాశము, యెగరోజు, రొమ్ముజబుబు మొదలగు వ్యాధులు శీఘ్రములో గుణమగును, దీనివలన బలహీనమును పోగొట్టి దేహమునకు శక్తియు, తేజస్సును కలుగచేయును. ఈ ఔషధమును చవన మహర్షికి దేవతలచే ఆయుర్వేదశాస్త్ర ప్రకారం యిప్పించగాను ఋషి బాల్యదశ నొందినందున చవన ప్రాశన మను ప్రసిద్ధిచెందిన పరమౌషధము. వెల డబ్బి 1కి రూపాయలు 2, వి. పి. 7 అణాలు ప్రత్యేకము.

బొల్లికి మందు.

పైన పూయవలసినది. ఒక నారము వాడిన తప్పక గుణమిచ్చును మంటయుండదు. మెల్లగా పనిచేయును. అన్ని అత్యాములకు సరిపడును. ఒక సీసా ఖరీదు రు 2—0—0. 1 మొదలు 3 సీసాలవరకు వి పి, చార్జి 7 అణాలు అధికము. మావద్ద దొరకు ఆయుర్వేద ఔషధములయొక్క కేటలాగు కోరువారికి ఉచితముగా పంపబడును.

# అమృతాంజనము.

## సంవరమైన 1921 ఉపయోగమైన

## క్రొత్త క్యాలండరు

విక్రయమునకు సిద్ధముగనున్నది.

క్యాలండరు వెల 1 కి 0=4=0 వి. పి. ఖర్చులు సహా 0=6=0

వెంటనే వ్రాసుకొనవలయును.

| | | |
|---|---|---|
| తామర తైలము | పండ్లపొడి | మోహినీ తైలము |
| డబ్బి 1 కి, 0=6=0 | డబ్బి 1 కి, 0=2=0 | సీసా 1 కి, 0=12=0 |

## అమృతాంజనము

అన్ని నొప్పులకు దివ్యామృతము.

తలనొప్పి, జలుబు, పడిశము, రొమ్ము పడిశము, తలనొప్పి, వాయువు నొప్పులు, పోట్లు,
బెణుకులు, బిళ్లలు, మొదలగు నొప్పులకు దివ్యామృతము.
చక్కని డబ్బితో సహా వెల రూ. 0-10-0. డజను 1 కి రూ. 6-0-0 పోస్టు ఖర్చులు వేఱు.

## అమృతాంజనము డిపో,

౧౦౯, ఫీరిరోడ్డు, ఫోర్టు, బొంబాయి, ౬, తంబుశెట్టివీధి, మద్రాసు.

శ్రీమాన్ వైద్యరత్న పండిత
డి. గోపాలాచార్లుగారు స్థాపించిన

## ఆయుర్వేదాశ్రమము.

55, ఆచారప్పన్ వీధి, జార్జిటవున్, మదరాసు.

ఇందు, మామూలురీతిగా మందులు విక్రయింపబడును.
ప్లేగు, కలరా, ఇన్ఫ్లుయెంజా మున్నగు వ్యాధులకు
ను. తదితర వ్యాధులకును మందులు దొరకును.

వ్యాధివివరములను వ్రాసిన, మందులు నిర్ణ
యించి పంపబడును.

కోరువారికి క్యాటలాగు ఉచితము.

ఎస్. మాధవమీనన్ (ఆయుర్వేదాచార్య)
తంతి విలాసము } డి. దేశికాచార్యులు,
'పండిట్', మదరాసు. } జాయింటు ప్రొప్రయిటర్లు.


## ధర్మసాధని.

ప్రకటన పద్ధతి.

| | 1 సం॥ | ½ సం॥ | ¼ సం॥ |
|---|---|---|---|
| 1 కాలము. | రు. 60 | రు. 40 | రు. 24 |
| ½ " | " 40 | " 24 | " 16 |
| ¼ " | " 24 | " 16 | " 12 |

ప్రకటన ద్రవ్యము ముందుగానె చెల్లింపవలెను.


**Reg. No. M. 1094.**

**The Dharma Sadhani, Cocanada.**

(Printed and Published by K. Hanumanta Rao, at the Dharma Sadhani Press, Cocanada.)


V. P. *Rs.* *As.* **To M. R. Ry.**



61 Jayanti Gaganna garu B. A., L. T.,
Head Master, V. H. School,